# నాడూ నేడూ



ఇది పట్నాల ఈశ్వర రావు కథ.



అదో చీమలు దూరని చిట్టడివి. వి సూర్యకిరణాలు సోకని ఆ చిక్కటి చీకటి వేలమించి వాళ్లద్ద రూ పరిగెడుతున్నారు.

89 నల్లని శరీరాలు, మీద దట్టంగా పెరిగిన వెంట్రుకలు, అట్ట కట్టిన జడలతో చీకటి మసి పూసుకున్నట్టు, బరిసెల్లాంటి ఆయుధాలు చేతబుచ్చుకుని వాళ్లిద్దరూ అలా పరిగెడుతూనే ఉన్నారు.

వాళ్లిద్దరూ తండ్రి కొడుకులు. తమ మధ్య రక్త సంబంధం ఉందని తెలియని మనుషులు. ఆటవిక జీవనంలో తనకు జన్మనిచ్చింది ఆ పెద్దవాడేనని ఆ చిన్న వాడికి తెలియదు. పున్నామ నరకం నుండి రక్షించే పుత్రుడు ఆ చిన్నవాడేనని ఆ పెద్దాడికీ తెలియదు.

అయినా వాళ్లిద్దరూ కలిసే ప్రయాణం చేస్తున్నారు. ఆహారం కోసం, బ్రతకడం కోసం ఓ గమ్యం లేకుండా రోజుల తరబడి అలా సాగిపోతూనే ఉంటారు. వాళ్లకి ఇళ్లులేవి. బట్టలంటే తెలియవు.

అదేం దురదృష్టవోగాని, ఆవేళ ఎంత తిరిగినా వాళ్లకి ఎక్కడా జంతువు జాడ కనిపించడం లేదు. నల్ల కలువలాంటి ఆ కుర్రాడి లేత శరీరం బాగా అలసి పోయింది. ఆ దశలో తాగడానికి నీరు కూడా దొరక్క నీరసంతో, నిస్సత్తువతో స్పృహ కోల్పోయాడు. ఆ కుర్రాడి ప్రాణాలు ఝూపోస్తూ అనంతవాయువుల్లో కలిసి పోయాయి.

తన కళ్ల ముందే తనతో పాటే వచ్చిన తన లాంటి మనిషి నేలకొరిగి పోయాడు ఆకలితో దాహంతో తన స్థితీ దాదాపు అలాగే ఉంది. శవంగా మారి, తన ముందే పడి ఉన్న ఆ చిన్నవాడిని చూసాడా మోటు మనిషి.

మౌనంగా ఆ మృత దేహాన్ని తన భుజం మీద వేసుకుని వెనక్కి మరిలాడు. దహన సంస్కారాల కోసం కాదు. ...తామెప్పుడో దాటి వచ్చిన నీటి ఒడ్డున తన ఆకలి తీర్చుకోడం కోసం.

కొన్ని వేల యేళ్ల క్రితం నాటి ఆదిమ సమాజాన్ని, నాటి మానవ ప్రవృత్తిని, జీవన విధానాన్ని తెలియపరచడానికి హిస్టరీ లెక్చరర్ ఉదాహరణగా చెప్పే ఓచిన్న కథ అది.

కాని రాధిక ఆ వాస్తవాన్ని భరించలేక పోతోంది. ఆ కథ గుర్తొచ్చినపుడల్లా ఆమె ఒడలు అసహ్యంతో జలదరించి పోతోంది. తేళ్లూ, జెర్రులు పాకుతున్నట్టు ఏదో కొండచిలువ తన ఒంటిని చుట్టుకున్నట్టవుతుంది.

ఏ యుగం కాని, ఏలాంటి సమాజం కానీ, మనిషిని మనిషి పీక్కుతినడాన్ని ఆమె హరాయించుకోలేక పోతోంది.ఆకలికోసమో, సుఖంకోసమో, ఐశ్వర్యంకోసమో , అందలాల కోసమో అనుబంధాల్ని తెంచి, ఆప్యాయతల్ని మరచి మనిషి పశువులా ప్రవర్తిస్తాడంటే నమ్మలేక పోతోంది.

తను అలాంటి యుగంలో పుట్టనందుకు ఎంతో ఆనందించింది. ఇవాళ మానవుడు సాధించిన నాగరికతను ప్రగతిని చూసి మురిసి పోతోంది.

కాలేజీ నుండి వచ్చి ఇంటి మెట్లెక్క

## గుర్తుపట్టి తయితే....

"ఆపరేషన్ చేసేటప్పుడు డాక్టర్లంతా అలా మొహాలకు గుడ్డలు కట్టుకుంటారెందుకు ?" అడిగాడు రాధాకృష్ణ.

"ఆపరేషన్‌లో ఎవరు పొరపాటు చేశారో పేషంటు గుర్తు పట్టకుండా ఉండేందుకు" చెప్పాడు శ్రీను

— పద్మశ్రీ (మాణిక్యారం).

తున్న రాధికకి నాన్న గారి గొంతు వినిపించేసరికి ఆశ్చర్యమయ్యింది.

ఈ సమయంలో ఈయన యింట్లో ఉన్నారేంటబ్బా అనుకుని హాల్లో అడుగు పెట్టే సరికి తల్లి తండ్రులతో పాటు, అన్నయ్య, ఇంటి పురోహితుడు కూడా ఉన్నాడు. అప్పుడు అసలు సంగతి బోధ పడింది.

చదువుకుంటాను మొర్రో అంటున్నా వీళ్లు నన్ను చదవనిచ్చేట్టు లేరనుకుంటూ మౌనంగా తనగదిలోకి వెళ్లిపోయింది. ఏదో చెప్పలేని చిరాకు నిస్పృహ ఆవహించటంతో మంచం మీద వాలిపోయింది. వాళ్లేదో వాళ్ల గొడవలో ఉన్నారు. కళ్లు మూసుకు నిద్ర పోదామనుకున్నా ఏవేవో ఆలోచనలు, ఆకారాల నీడలు కళ్లముందు కదలాడుతున్నాయి.

దట్టంగా అల్లుకున్న చెట్ల మధ్య చిక్కగా పరుచుకున్న చీకటితో కూడిన అడవి. ఆ అడవిలో ఒకదానినొకటి వెంట తరుముతున్న అడవి జంతువులు. పులినోట చిక్కి గిజ గిజ లాడుతున్న లేడి పిల్లా, పొంచివున్న వేటగాడు సినిమా రీలులా కదలిపోతున్న భయంకర దృశ్యాలు. తన గొంతు నెవరో నొక్కేస్తున్న అనుభూతి వద్దంటున్నా తన మెడకురి బిగిస్తోన్నట్టు నోట మాట రాక, అరి చే శక్తి లేక కొయ్యబారినట్టు.

"సంజ వేళ నిద్రేవిటే!?"- తల్లి పిలుపుతో తెలివొచ్చి కల నిజం కానందుకు వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్టయింది. మెల్లగా కళ్లెత్తి చూసింది తల్లివైపు.

"వాళ్లెళ్లి పోయారా?" కాఫీ చప్పరిస్తూ అడిగింది.

" ఆ! ఇదిగో ఈ ఫోటో చూడు! " అంది జానకమ్మ.

నిరాసక్తంగా అందుకుని ఫొటో చూసింది రాధిక. తన కళ్లను తనే నమ్మలేకపోయింది. విస్తుపోయి తల్లి వైపు చూసింది.

"ఎవరమ్మా ఈ అమ్మాయి?" ఆశ్చర్యంగా అడిగింది రాధిక.

" అమలాపురం వాళ్లు. వచ్చే వారం వెళ్తాం. అమ్మాయి బాగుంది కదూ! మీ అన్నయ్యకి నచ్చింది. నలభై వరకు ఇస్తారంట! " అంది తల్లి.

"అన్నయ్యకా...?" నమ్మలేక పోతోంది. ఆ మాటే అనేసింది తల్లితో.

తల్లి తనవైపు విచిత్రంగా చూసినట్టనిపించింది.

"అదేవిటే! పిచ్చిమొహమా? వాడు మగాడు కాడూ! పెళ్లి చేసుకోడూ!..." దీర్ఘం



తీస్తూ అందామె.

"అది కాదమ్మా! రేణుని అనుకున్నాం కదా!"

"అనుకుంటే! అనుకున్నవన్నీ అయిపోతాయా?" కసుకుకుంటూ జవాబిచ్చింది జానకమ్మ.

ఇలా మాటాడుతోంది తన తల్లేనా? నమ్మలేక పోతోంది. తల్లి అంతరంగాన్ని అర్థం చేసుకోలేకపోతోంది.

తనకు ఊహ తెలిసినప్పటినుంచి రేణు ఒదిన, మాకోడలు - మాకోడలు అని అమ్మ అనడం... ఇవాళ మామయ్యకు వ్యాపారంలో నష్టం వచ్చి ఆర్థికంగా దెబ్బ తినడంతో ప్లేటు ఫిరాయించడం, తల్లి దండ్రులు ఆత్మీయతల కంటె డబ్బుకు ప్రాధాన్యతనివ్వడాన్ని అంగీకరించ లేక పోతోంది రాధిక.

"మామయ్య కట్నం ఇవ్వలేడనేనా రేణూని వద్దంటుంది?" విసురుగానే అడిగింది.

"ఏవిటే నీ ఉద్దేశ్యం? ..." అని క్షణకాలం కూతురి ముఖంలోకి చూసి "సరే అలాగే అనుకో" అంటూ అక్కణ్ణుంచి విసవిసా వెళ్లిపోయిందా తల్లి.

చేష్టలు దక్కి మాటలు రాని బొమ్మలా ఉండిపోయింది రాధిక తల్లి వెళ్లిన వైపే చూస్తూ.

తన తల్లి అకారణ కోపానికి ఏ విధమైన భాష్యం చెప్పుకోవాలో అర్థం కాలేదు ఆమెకు.

అన్నయ్యకు వదినంటే ప్రేమ. అయినా అతడే పెళ్లికి అంగీకరిస్తున్నాడట.

రాధిక ఆలోచిస్తూనే ఉంది.

తన పెళ్లి జరగవలసుందన్నది నిజం.

తను వద్ద డబ్బులేదన్నదీ నిజమే. అయితే మాత్రం??

రాధిక ఇంకా ఆలోచిస్తూనే ఉంది.

## కల్పితం

"మీ నవలలో హైదరాబాదులో తుఫాను వచ్చినట్లు రాశారేమిటి ?" ఆశ్చర్యంగా అడిగాడు ఆనంద్; రచయిత్రి సరోజను.

"అందుకేగా చివర్లో 'కల్పితం' అని రాశాను." టక్కున జవాబిచ్చింది సరోజ.

## ముద్దు నోరు మూత...

"భార్యలను రోజంతా ఎక్కువ సేపు నోటిలో నోరు పెట్టి ముద్దు పెట్టుకోవాలిరా"

"ఛ... ఛ.... అలాయితే లోకువయిపోతామేమో"

"కాదురా బాబూ... వాళ్ళను కాసేపయినా నోరు మూయించాలంటే అంతకంటే వేరే మార్గం లేదు.

--కె.వి.మధుసూదనరావు